# Kabaddi Team For South Zone Inter University Tournament

**తేది: 18.12.2018**

ద్రావిడ విశ్వవిద్యాలయం కబడ్డీ జట్టు చెన్నై ఎస్ఆర్ఎమ్ యూనివర్శిటీలో జరిగే సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ కబడ్డీ పోటీల్లో పాల్గొనేందుకు వెళ్తున్నట్లు ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.పెంచులయ్య తెలిపారు. ఈ నెల 19 నుండి 23వ తేదీ వరకు జరిగే సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ కబడ్డీ పోటీల్లో వివిధ విశ్వవిద్యాలయ జట్లతో ద్రావిడ విశ్వవిద్యాలయం పురుషుల జట్టు తలపడనుందని తెలిపారు. 12 మంది కబడ్డీ క్రీడాకారులతో కూడిన జట్టు చెన్నైకు వెళ్ళి పోటీల్లో పాల్గొనడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వర్శిటీ ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.పెంచులయ్య, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య జి.ఎల్.నారాయణప్పలు క్రీడాకారులతో కరచాలనం చేసి పోటీల్లో గెలుపొంది రావాలని ఆకాంక్షించారు. ఈ పోటీల్లో ద్రవిడ వర్శిటీ జట్టు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆచార్య కరీముల్లా, ఫిజికల్ ఇన్స్ట్రక్టర్లు నవీన్, మోహన్‌గౌడ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

